# భవిష్యత్కాంత

అరకపల్లి (కోడూరి) కౌసల్యాదేవి

"మానవుడు చంద్రమండలంమీద విహరించి జండా ఎగరేసి వచ్చాడు" అన్నంతవఱకు విశేషం బాగానే వుంది—బాగానే ఏమిటి—ఘనంగానే వుంది కాని ఆతడు తెచ్చిన వివరాలు మాత్రం ఏమీ ఆనందదాయకంగా లేవు నామటుకు నాకు.

చంద్రమండలాన్ని త్రవ్వి, ఇంత మట్టీ యిన్ని రాళ్లూకూడా మోసుకొచ్చాడు. చంద్రమండలంపై అతడు చూచినంత వఱకూ అంతా రాయీ, రప్పా, మట్టీ! 'చంద్ర శిల!' అంటూ ఏదో పేద్ద పేరు పెట్టారు కానీ, ఏ రాయైతేనేం పళ్ళూడగొట్టుకోవడానికి?

చంద్రుడిని మానవుడు త్రవ్వి పారేస్తాంటే ఇహ అతడి మహిమేముంది? సూర్యచంద్రులు విష్ణుమూర్తియొక్క రెండు నేత్రాలూనట! శ్రీ లక్ష్మీదేవితో బాటు పాలసముద్రంలో పుట్టి ఆమెకు తమ్ముడైనందున, ఈ చంద్రుడు లోకమందరికీ చందమామ! ఇహ శృంగానికా—ఈ చంద్రుడంతటివాడు లేనే లేడు! దక్ష ప్రజాపతియొక్క ఇరవై ఏడుగురు కుమార్తెలనూ పెళ్ళాడిన ఘనుడు ఆ తర్వాత వాళ్ళని సరిగా చూడక, దక్షుడి ఆగ్రహానికి గురై, శంకరుని శరణువేడి అతడి జటాఝూటంలో దాక్కొని, చావు దప్పి కన్ను లొట్టపోయినట్టుగా—నెలలో ఓ పక్షం రోజులు తరుగుతూ మరో పక్షంరోజులు పెరుగుతూ వస్తున్నాడు. అవే కృష్ణపక్షం, శుక్లపక్షం. చంద్రుడు పూర్తిగా మాయమైతే అమావాస్య. నిండుగా వున్ననాడు పున్నమి. ఇదంతా గాక గురుపత్ని 'తార'తోనే ప్రణయం సాగించిన సాహసి ఈ చంద్రుడు. ఇంత రసికుడు కావటం వల్లనేనేమో ప్రేయసీ ప్రియులకు అతగాడు అంత అపురూపంగా కన్పిస్తాడు!

ప్రేమికులకూ, క్రొత్త జంటలకూ అతి ప్రియమైనదీ, అపురూపమైనదీ పూర్ణిమ. కోరికలు రగిలించేవాడూ, ఆశ లూరించేవాడూ, ఒక్కోతరి రాయబారం నడిపేవాడూ కూడ అందాల చందమామే. ఒకప్పుడు అవతారపురుషుడైన రఘు

రాముడే ఏడ్చి మారాం చేశాడట చంద మామ కావాలని! ...అమ్మమ్మకై తేనేం. గురువర్యులకై తేనేం ఉగ్గుపాలతో రంగ రించి పోసి జీర్ణింపజేసిన పురాణాలు యివి హైందవులందరికీ.

మరి ఇవన్నీ ఇప్పుడసలు నిజమేనా అన్పించటం లేదూ? "ప్రేయసీ నీ నగు మోము చంద్రబింబమువలె నున్నది!" అంటే "ఓసీ, ఎంత ఫోసగరు! నేను పట్టిముద్దలాగున్నానా?" అంటూ పళ్లు రాలగొట్టక పోతుందా ఏ ప్రియురాలు మాత్రం! ప్రాచీనమైన వాల్మీకి రామా యణంనుండి ఈనాటివరకూ ఎక్కడ చూచినా కవితలో చంద్రుని ప్రశంసే! అందానికి చంద్రుని మించిన ఉపమానం లేనేలేదు యింతవరకూ! కాని ఇప్పుడు! అంతా తలక్రిందులై పోయి మెదడు వేడెక్కిపోవటం లేదూ?


"మన మిరువురం .... తారాచంద్రు లం...." అనుకుంటూ ప్రేయసీప్రియులు యుగళగీతాలు పాడ కొనే అవకాశం లేదింక! అసలు చంద్రుడే పర్వతా— ఇదో గ్రహం అంటూంటే ఇంక తార కోసం ఎక్కడ ఆలోచించేది!

అందుకే చంద్రునితో కలిసిన ఏ ప్రేమగీతం విన్నా వెనుకటంత సంతోషం ఇప్పుడు కలగటంలేదు.

ఇంతకూ చంద్రునితో ముఖ్యాను బంధం గల మన గొప్ప పండగ—పర్వ దినం వినాయక చవితిమాట ఏమిటి? వినాయకుని గుజ్జురూపం చూచి నవ్వినం చంద్రుడు పార్వతీదేవి శాపం పొందడం. ఆ చవితి చంద్రుని చూచిన శ్రీకృష్ణునికి అపవాదు రావడం ఇదంతా అబద్ధమేనా? చంద్రుడే అబద్ధమంటే ఈ పురాణాలూ అబద్ధమే ననుకోవాల్సిందేనా? ఈ చాంద్రా యణమంతా కల్పనేనా?

పాపభూయిష్ఠమైన ఈ లోకాన్ని చూడలేక శ్రీ వేంకటేశ్వరుడు శిలా రూపం ధరించాడన్నట్లుగానే ఈ పాపిష్ఠి లోకంలోని కర్మకాండలన్నీ చూడలేక చంద్రుడుకూడా రాయీ రప్పగా మారి పోయాడా? లేక తార విషయంలోలాగానే ఏదైనా కొంటెపని చేస్తే కోపం వచ్చి సాంబశివుడు తన నెత్తిమీదినుంచి తొల గించి నేలకేసి కొట్టాడా ఈ చంద్రుణ్ణి? అటువంటిదేదో జరగకపోతే అంత అగ్రస్థానంనుంచి యింత అధమస్థానాని కెందుకు దిగజారిపోతాడని?

జ్యోతిశ్శాస్త్రంలోకూడ చంద్రునిది అతి ముఖ్యమైన స్థానం—ఇటు హైందవ శాస్త్రంలోనూ, అటు ఆంగ్లేయ శాస్త్రం లోనూ కూడ! పౌర్ణమి ముందు, అమా వాస్య తర్వాత — అంటూ చంద్రుని పెరుగు తరుగులనుబట్టి మనం ఎన్నో పనులు చేయుటం ఆచారం. చంద్రుని తరుగూ పెరుగులకూ, సముద్రపు ఆటు పోటులకూ ఎంతో సంబంధం. పౌర్ణమి రోజునాడు సముద్రం ఎగిరెగిరి పడుతుంది కెరటాలువేసూ! పిచ్చివాళ్ళకూడా పౌర్ణమి




ముందు పట్టపగ్గాలు లేనంతగా వుంటాయి మరి! పిచ్చివాడిని lunatic అనడంలో గల అర్థం అదే. ఆకాశంలో వున్న మట్టి ముద్దకు ఈ మానవమేధపై ఇంత అధికారం ఏమిటో తెలియదు కదా!

పోనీ వట్టి మనుషులమేనా అంటే కాదే! పూలూ చెట్టుచేమలూకూడా ఆరాధిస్తున్నాయి ఈ చందమామని. అంత ఎత్తున ఆకసాన ఆ చంద్రుడుగారు కన్పించనిదే ఇక్కడ నేలమీద కలువ భామ వికసించదు; చంద్రకాంత హసించదు! మేంమాత్రం తీసిపోయామా ఉన్నట్టుగా పక్షులుకూడా ఏమాప! చక్రవాకం ఎవరెఱుగనిది! చంద్ర చకోరానుబంధం ఎవరికి తెలియనిది! వెన్నెల పులుగు అనే నామాంతరం సంతరించుకున్నదికూడా అందుకే కదా!

"చంద్రుణ్ణి చూసొచ్చాను. చం మీద నడిచొచ్చాను" అంటూ దేశంవాడు ఎగిరెగిరి పడ్డే పడొచ్చు, చంద్రుని చుట్టూ పరిభ్రమించే భార సుందర శృంగార కవితకుమాత్రం గొడ్డలిపెట్టు. ఈ ఘనవిజయం పై కవిహృదయాలకేమాత్రం సంతోష కాదు. అందానికీ ఆహ్లాదానికీ మా చంద్రుడనుకొంటూ "సుధాకర "సుధాంశుడు" "వెన్నెలరేడు" కీర్తిగానం చేస్తూ కావ్యసృష్టి చేసే వాళం శాశ్వతంగా దూరమైపో కదా! అసలు చంద్రుడు లేని కావ్యం వున్నాయా ఇంతవఱకూ! ఏ మొఖం పెట్టుకొని సుందరమూ

ం|ద్రుడితో పోల్చగలం? విందుచం|ద్రుని
గాస్తూ నాయికానాయకులు పాటలు పాడు
ంటూ గంతులు వేసే దృశ్యం చి|త్రీక
ంచటాని కిక ఏ సినీ డై రెక్టర్ మా|త్రం
హూపించగలడు?

వెనుకటి రోజులలో నవల |వ్రాయా
శే చక్కటి కథాంశం. లిఖించేందుకు
వ సమయం. నామకరణం—ఇవి
|త్రమే సమస్యలుగా వుండేవి. ఇప్పుడు
|క్రొత్త సమస్య ఎదురైంది. చం|ద్రుని
వర్ణించేది? ఏమి |వ్రాయాలి? పోనీ
లేద్దామా అంటే అదీ అంగీకారం
దు. 'అతిలోకసుందరి—అతి సున్నిత
రూపం—అహ్లాదకరమైన స్వభా
...' అంటూ లక్షవర్ణనలు చేసినదాని
పి. 'చం|ద్రునితో సరితూగు మోము'
వల రేనినే కవ్వించగల సౌకు
్యం' అని ఒక్కవాక్యం |వ్రాస్తే
యేది. ఇప్పుడిక |క్రొత్తగా ఏ
గా వర్ణనలు చేసేది? మానసికంగా
తిన్న ఈ పరిస్థితిలో ఈ చందమామ
ఇటు పరి|గ్రహించనూ లేక అటు
పించనూ లేక అవస్థగా వుంది.
ం కలం తీస్తే ముందు యిదే
్య తలెత్తుతోంది.

....పున్నమీ వెన్నెలలు పూల
పుగా....'' అంటూ కమ్మనిగానం
పరవశించే అవకాశం ఇంకెక్క
పున్నమివెన్నెల కురిపించే ఆ చంద
కు చూచి మనసులో ఇపుడు ఉల్లా
సానికి బదులు కల్లోలం రేగుతూన్నది.

డాబామీద .... ఒంటరిగా .... విందు చం|ద్రుని చూస్తూ నిలబడిపోయి సర్వం మఱచిపోవటం నాకు అలవాటు. ఈనాడూ అలాగే నిలబడ్డాను.

''ఏమిటోయ్ అంత ఆలోచన! ఇక్కడ యింకా మనుషులం వున్నాం కాస్త మాట్లాడకూడదూ? .... సారీ, డిస్టర్బ్ చేశానా?''

నాకు నవ్వు వచ్చింది.

అన్నింటిలో ఏ మాటకూ బదులు పలుకలేదు.

అది ఎవరి |ప్రవేశమైనా కావచ్చు; డిస్టర్బన్సే నిస్సందేహంగా. ఆలోచించేప్పుడు ఏకాంతాన్ని అభిలషిస్తాను.


''మమ్మీ .... డాడీ పిలుస్తుంటే .... మాట్లాడవేం?'' నేనూ ఉన్నానంటూ రెండేళ్ళ మాధవి అధికారం!

నేను మాట్లాడలేదు.

పరీక్షగా చూస్తున్నారనుకుంటా నన్ను. తం|డ్రీ కూతుళ్లు.

''ఏమిటంత దీక్షగా చూస్తున్నావు చం|ద్రుణ్ణి? మనం ఎప్పుడు వెళ్ళగలమా—ఏమున్నాయో చూచివద్దామా అనా?.... ఇన్ని విచి|త్రాలు జరుగుతూండగా లేనిది—ఇక ఆ రోజులు మా|త్రం రాకుండా వుంటాయా? చూద్దాం లే!''

''హతోస్మి! ఆఫీసులో రొటీన్ వర్కుకు అంకితమైపోయే ఈ మర మనుష్యులకు యింతకంటె వేరే కవిత్వం




ఎక్కడినుంచొస్తుంది?"

"మమ్మీ" చేతులు చాపింది మాధవి.

దాన్ని యాంత్రికంగా అందుకున్నానే కాని నా దృష్టి చంద్రుని మీది నుండి మరల లేదు.

రెండు నిముషాలు నిశ్శబ్దం.

"మమ్మీ!" ఎంతో మెల్లగా, మధురంగా పిలుస్తోంది మాధవి.

నేను పలుకలేదు.

షికారుకో పార్కుకో తీసుకుపొమ్మని చేరిందేమో! అంతకంటె పనేముంటుంది దానికి.

"ఇలా చూడు మమ్మీ!" మళ్ళీ పిలుస్తూ నా రెండు చెంపలకూ తన చిన్నారి చేతులు ఆన్చి బలవంతంగా తన వేపు త్రిప్పుకుంది

"ఏమిటి?" చీకాకు పడుతూ అడిగాను. పరిష్కారం లేని సమస్యతో నేను బాధపడ్తూంటే దీని అర్థం
లేని గొడవ ఒకటీ మధ్యన!

"అటు చూడు మమ్మీ!" చం
దెసగా చూపుడువేలుతో చూపుతో
"ఆకాశం పెద్ద బొట్టు పెట్టుకుంది మమ్మీ!"

ఉలికిపడింది నామనస్సు.

నా పరధ్యానం పరుగులెత్తి పంచలైంది.

"కదు మమ్మీ!" రెట్టించింది మా

పరీక్షగా చూచాను!

నిర్మల నీలాకాశం!

అపుడే ఉదయించిన నిండు ద్రుడు!

పసిమి మిళితమైన అరుణ విరజిమ్ముతూన్న పూర్ణ బింబం!

ఇన్నాళ్లుగా నన్ను బాధిస్తూన్న స్యకు పరిష్కారం లభించినట్లయిం



మాధవి పసిదైనా ఉపమానం ...గా, అందంగా చెప్పిందనిపించింది. ఒక ప్రత్యేకమైన పరిధిలో, ఒక ...గో ఆలోచించడం అలవాటై పోయిన తరం రచయిత్రీ రచయితల వల్ల కవితలో క్రొత్త పోకడల నాశించడం ...వసరం. భవిష్యత్తులో ఈ పసివాళ్ళే ... భావాలు వెదజల్లాలి!

'నువు పెట్టుకొనే బొట్టులాగే ... షమ్మ!'' మాధవి ఇంకా వత్తి ...వుంది.

"ఔనమ్మా! ఔను!'' సంతోషంగా పెట్టుకొన్నాము.

...న మాటలు విని, తన భావానికి ఆమోదం వెలిబుచ్చడంతో మాధవికి ఎక్కడలేని సంతోషం వచ్చింది. కేరింతలు కొడ్తూ వెళ్ళిపోయింది ఆడుకోవడానికి.

సమస్యకైతే ఏదో పరిష్కారం లభించింది కాని, నా మనస్సుకు బాధోపశమనం కలుగలేదు.

అతిగా మన్నన లందుతూ మేడిపండులా బ్రతికే ఒక్కో ఉన్నతోద్యోగి కిడకు లంచాల కారణంగా పదవీచ్యుతుడై విసర్జించ బడిన చందాన—అత్యుత్తమమైన, అపురూపమైన, అనమానమైన కవితాపీఠం నుండి తొలగింప బడిన ఓ చందమామా—నీకు నా సానుభూతి!